

డి. కామేశ్వరి

అనగనగా ఓ ఆనందరావు! ఇదేమిటి ఇదేమైన చిన్న పిల్లల కథ అలా మొదలుపెడుతున్నావు అని ఆదిలోనే హంసపాదువేయక చదవండి. ఇది ఆనంద రావు గురించి ఉపోద్ఘాతం అన్నమాట. ఆనందరావు బి. యే., ప్రస్తుతం ఆంధ్రదేశంలో పెద్దపట్టణం కాదు, పల్లెకాదు—మామూలు బస్తీలో ఒకఆఫీసులో యు. డి. గుమాస్తా. పాతికేళ్ల బ్రహ్మచారి. ఆనంద రావు అన్న ఇన్నాళ్ళ పెళ్లిచేసుకోనని భీష్మించి కూర్చుని, మొన్ననే తన తమ్ముడు తనమీద పడి పీడిస్తున్నాడని (క్షమించండి, ఇంతకంటే సరస మయిన పదం తట్టనందుకు) జాలితలిచి (అన్నకి అయితేగాని తమ్ముడుకి పెళ్లిఅవదుగదా) ఆఖరికి రెండు నెలల క్రితం పెళ్లిచేసుకున్నాడు. అంటే ఇంక ఆనందరావు పెళ్లికి 'క్లియర్' అయింది అన్నమాట. ఆనందం ఆకారం వర్ణించాలంటే 5'—6'' పొడుగు, అమాయకత ఉట్టిపడే మొహం, మొత్తంమీద చెప్పాలంటే ఏ పెళ్లికూతురు ఆనందాన్ని చూసి తిరిగిపోదు. ఆనందానికి ఆ పేరు తండ్రిఎంత ఆలోచనతో పెట్టాడో అనిపిస్తుంది. అసలు ఆ 'నామకరణం' నాడు ఆనందాన్ని పుట్టించిన బ్రహ్మ ఆనందం తండ్రి బుర్రలో దూరి ఆ పేరు పెట్టించిఉండాలి. ఎంచేత అంటారేమో ఈ పేర్లు ఉన్నాయి చూశారూ! మనిషికి, పేరుకి ఎక్కడా సంబంధం కంచు—కాగడతో వెతికినా కనబడదు. ఉదా:—లక్ష్మీపతి గర్భదరిద్రుడు, శాంతికి ముక్కుమీదుంటుంది కోపం, కుటుంబరావుకి అసలు పిల్లలుండరు, సరస్వతికి ఓ అంటే నా రాదు, మీనాక్షికి కళ్లు ఎక్కడ ఉంటాయో కనబడవు ఇలా చెప్పాలంటే ఎన్నైనా చెప్పగలను కాని, మీకు కథ కావాలి కాని ఈ పేర్ల పట్టిక కాదని మానేస్తున్నాను కాని ఆనందం తన పేరుకి సార్థకత చేకూర్చాడు. ఆనందాన్ని కన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు, ఊళ్ళోవాళ్లు కాని, స్నేహితులు కాని ఆనందానికి ఇప్పటివరకు కోపంరావడంఅనేది చూడలేదు. మీరు వెళ్లి 'వెధవా' అనండి ఏమి అనుకోడు; ఒక చెంపమీద కొట్టండి ఇంకోచెంప అందిస్తాడు; మొహంమీద ఉమ్మేస్తే తుడిచేసుకుని 'థన్స్' మీతో నాకేమిటి ఏనుగు వెడుతూంటే కుక్కలు మొరుగుతాయన్నట్లు నవ్వి వెళ్లిపోతాడు పాపం 'చిదానంద'మూర్తి. చెప్పు కోవాలంటే పేరుకి, మనిషికి ఇంత అవినాభావ సంబంధం ఉన్నవాడు ఒక్క ఆనందమేనంటే అతిశయోక్తి

మనోరంజకమైన, మధుర సువాసనలతో కూడిన
బైకో ప్రొడక్ట్సువారి ఫర్ఫ్యూము కాంపౌండ్సు
* హేరాయిలు * పౌడరు * బ్రిలియంటైన్సు * అగరుబత్తి
తీసుకొనుటకు అనువైన ధరలలో శ్రేష్ఠమైనవి
శాంపిల్సు, ధరల వివరములకు దిగువ ఎడ్రసులకు వ్రాయండి:
* మట్టుపల్లి గోపాలకృష్ణమూర్తి, బి.కాం., మెయిను రోడ్డు, గుంటూరు.
* షా ఉత్తము చంద్ మకరాజ్, పులిపాటివారి వీధి, విజయవాడ.
* మనోహర ఫర్ఫ్యూమరీ కంపెనీ, బెండికొట్ల వీధి, విజయవాడ.

కొఠారివారి
సూపర్ ఫాస్ఫేట్
రెడీస్టాకులనుండి లభించును.
పాలిథైన్ లైనింగ్‌గల లేక లేని 100 కిలో లేక 50 కిలో ప్యాకింగులలో సూపర్ ఫాస్ఫేట్ పౌడర్ లేక మాకుల లభించును ఎక్కువ పరిమాణము కొనువారికి ప్రత్యేకరేట్లు. వివరములకు
బ్లూ మౌంటెన్ ఎస్టేట్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
ఫర్టిలైజర్ డిపార్టుమెంట్, ఓరియంటల్ బిల్డింగ్స్, అర్మీనియన్ వీధి, మద్రాసు-1
వారితోగాని లేక వారి అధికారము పొందిన డీలర్లతోగాని సంప్రదించండి




# ఆనందరావు

21 వ పేజీ తరువాయి

సంగా అడిగినట్లు అయ్యరు తన గారపళ్ళు బయట పెట్టి "నేనుదా ఆ కాకరకాయలు కూరచేయడం మొదలుపెట్టిన మీరుదా 'వాలనుండి' ఇంటితో వండుకుని తినాలి" అన్నాడు నవ్వుతూ. ఆనందం ఆశ్చర్యంగా "ఏం" అన్నాడు. అయ్యరు ఆ కూర చేయిస్తే తానెందుకు ఇంటితో వండుకోవాలో బోధపడక "నేను శేరు రూపాయున్నర, రెండు రూపాయలు పెట్టిదా కూర చేయిస్తే హోటలు రేపే దివాలాతీస్తుంది" అన్నాడు తన విట్కుకి తనే నవ్వుతూ. అప్పను "మరి ఎందుకు దివాలా తీయను! నానా చెత్త కలిపి మా మొహాన్న కొట్టి లాభాలు తీస్తున్నావు" అని అనుకొన్నాడు మనస్సులో, పైకి అనే ధైర్యంలేక మళ్ళీ ఈ హోటలే గదా గతి! ఈ అయ్యరు కలగాపులగం చేయించని కూర అంటూ ఉందా అని ఆశ్చర్యపోతాడు ఆనందం. వంకాయలో బెండకాయ, బీరకాయలో చిక్కుడుకాయ, గుమ్మడికాయలో పొట్లకాయ ఇలా రకరకాలు కలిపి క్రొత్తరకం సృష్టిస్తూ ఉంటాడు ఈ కూరలు కలపడం అంటే ఒక సంగతి జ్ఞాపకం వస్తుంది అది ఇక్కడ చెప్పడం అనవసరం అయినా అప్రస్తుతం కాదనుకుంటా. ఒకసారి అయ్యరు చామదుంపలు, బెండకాయ, బచ్చలికూర కలిపి కూటు చేయించాడు దాన్లో ముక్కలు అన్నీ బాగా ఉడికి అదేమిటో ఆనవాలు తెలియకుండా ఉంది మామూలుగా ఆనందం భోజనంముందు కూర్చుని ఇవాళ ఈ క్రొత్త సృష్టి ఏమిటో అనుకుంటూ కొంచెం 'కూటు' తీసి నోట్లో పెట్టుకోబోయేడు అంతే! ఆకునించి నోటిదాక ఒకటే 'తీగలా' దట్టంగా సాగివుండిపోయింది అప్పుడు చూడాలి ఆనందం మొహం. అప్పుడే గనక ఎవరైన ఫోటో తీసి ఏదైన 'కాంపిటీషన్‌కి' "ఆశ్చర్యాంబుధిలో" అని కొటేషన్సులో పెట్టి పంపుతే మొదటి బహుమతి కొట్టేసి ఉండేవారని ఘంటాపథంగా చెప్పగలను ఆ చేయి వదుల్చుకోడానికి బాల్చీడు నీళ్ళు, ఒక సర్వరు సహాయం కావల్సివచ్చాయని నేనంటే నమ్మరేమో ఆనందం చేయి గబగబా కడిగేసుకుని అయ్యరు దగ్గరికి వెళ్ళి, "అయ్యరూ! కంగ్రాచ్యులేషన్స్! నీ ఊహ అమోఘం, నీవింకా ఈ హోటలు పట్టుకుని ఎందుకు వేళ్ళాడుతున్నావో నాకు బోధపడడంలేదు వెంటనే ఆ 'జిగురు' (బంక) సీసాలలో పెట్టి మార్కెట్టులో పెట్టించు మన గవర్నమెంటు స్టాకు అంతా ఒకసారే కొనేసి విదేశాలకు కూడా ఎగుమతి చేస్తారు ఇంక చూడు నీ జిగురు బుడ్లకి వచ్చినంత విదేశీ మారకద్రవ్యం దేనికి రాదు, లక్షాధికారివి అయిపోతావు అంటే నమ్ము" అన్నాడు గడగడా అయ్యరూ, చుట్టూ ఉన్నవాళ్ళు ఆనందం అంటున్నది ఏమిటో బోధపడక తెల్ల మొహాలు వేశారు "ఏమిటి సార్! మీరంటున్నది ?" అన్నాడు అయ్యరు. "అదేనోయ్! నీ ఇవాళ

చేయించిన 'కూటు' ఉంది చూశావు. అదంతా వడబోస్తే దాని 'సారం' బ్రహ్మాండమైన జీగురుగా పనికొస్తుంది. ఈ హోటలు వ్యాపారం ఎత్తేసి ఆ వ్యాపారం పెట్టావంటే లక్షలు ఆర్జిస్తావు" అన్నాడు ఆనందం నవ్వుతూ. చుట్టూ ఉన్నవాళ్ళు గొల్లున నవ్వారు. అయ్యరు దమ్మిడి అంత మొహం చేసుకొని "అదేమిటి సార్! అట్లంటారు. చాల బాగుందని అందరు మరి మరి అడిగి వేయించుకున్నారు" అన్నాడు. అవును తినక ఏం చేస్తారు? అంతకంటే ఏం లేనప్పుడు అని అనుకున్నాడు. సరే ఇంతకీ చెప్పేదేమిటంటే అయ్యరు హోటలులో ఆ కాకరకాయలు వండించడని తేలిపోయింది రెండు రోజులు పోయాక ఆనందానికి ఒక ఆలోచన వచ్చింది అయ్యరు కొని, చేయడు కాని, తను కొని పట్టుకు వెడితే చేస్తాడేమో అని అడుగుదా మనుకున్నాడు ఆరోజు అయ్యరు దగ్గర కూర్చుని నెమ్మదిగ "చూడు అయ్యరూ! నాకు ఆ కాకరకాయ కూర అంటే పెద్ద ఇష్టంగానీ, ఒక సావుశేరు తెస్తాను, మీ హోటలులో చేయించి పెడుదూ" అన్నాడు. అయ్యరు నిర్మొహమాటంగా, రెండేళ్ళనించి ఉన్న 'ఖాతాదారు' అని అయినా ఆలోచించకుండా 'అదెట్లా స్వామి! ఇవాళ మీరు ఆ కాకరకాయంటారు రేపు ఇంకోరు ఇంకోటి చేయించమంటారు. ఇవన్నీ చేస్తూ కూచోడానికి మాకుదా తీరుబాటు ఎక్కడ? మా పనితోనే మాకు తీరదు. అయినా మా పెద్ద తప్పేలాలో మీ సావుశేరు కూర ఎట్లా వండమంటారు సార్?" అన్నాడు పాపం ఆ ఆశ కూడ పోయింది ఆనందానికి ఎంత నిగ్రహించుకుందామన్నా అవి చూసేసరికి ఆ నిగ్రహం సడలిపోయేది పోనీ తనే తన గది ఆ కాకరకాయలు తెచ్చుకుని వండుకుందాం అనుకున్నాడు కాని దానికి కావలసిన జాబితా (ఒక స్టౌ, చవుక స్టౌ అయినా తొమ్మిది రూపాయలు! కిరసనాయిలు, గిన్నె, గరిట, ఉప్పు, కారం, చాకు, పోపుసామాను, మూనె) చూసేసరికి ఆనందం గుండె గుభేలుమంది ఒక్క కూర కోసం 20, 25 రూ ఖర్చు పెట్టడమా? పోనీ డబ్బుకి చూసుకోకపోయినా, ఇంతా చేస్తే అది సరిగా వచ్చి ఏడుస్తుందని ఏముంది? పాపం! తినడం అంటే తెలుసు కానీ, ఎప్పుడైనా వండేడా! వండుతూంటే చూశాడు గనుకనా! ఇంక తన యోగంలో ఆ కాకరకాయ కూర తినడం లేదేమో అని నిరాశ చేసుకున్నాడు ఆనందం. కాని భగవంతుడు అంత నిర్దయుడు కాడు. ఆనందం మొర ఆలకించాడు ఆనందం తండ్రికి పెండ్లి చేయాలని బుద్ధిపుట్టి, రెండు మూడు సంబంధాలు ఉన్నాయి; చూసుకోడానికి రమ్మని రాశారు ఆరోజు 'ఆనందం' ఇంతా అంతా కాదు. ఇంక ఆ హోటలు భోజనానికి స్వస్తి చెప్పొచ్చు; కావలసి నప్పుడల్లా ఆ కాకరకాయలు వండించుకుని తినచ్చు అనుకున్నాడు పిల్లని చూసి ఒప్పుకున్నాడు. పెద్ద అందగత్తె కాకపోయినా పంసారపక్షంగా ఉంది. అయినా ఇంతటి బి. య్యేకి, తన బోటి య్యు డి గుమాస్తా ఉద్యోగానికి ఇంతకంటె మంచిది ఎక్కడ వస్తుందిలే అని సరిపెట్టుకున్నాడు ఒక శుభ ముహూర్తంలో ఆనందం ఒక ఇంటివా డయ్యాడు ఇంక ఆ కాకరకాయ కూర తినడానికి ఏ అడ్డు లేదని అనుకున్న ఆనందానికి 'మూఢ మాసం' వెడితే గాని పిల్లని పంపనన్న మామగారి మాటలు ఆఘాతంలా తగిలాయి. చేసేదిలేక ఒంటరిగా వెళ్ళాడు మూఢాన్ని తిట్టుకుంటూ. అంటే ఇంకో నెల్లాళ్ళదా పడిందన్నమాట ఆ కాకరకాయ కూర తినడం. క్రమంగా ఆ నెల గడిచి ఒక మంచి రోజున జానకి, ఆనందం—గృహం పావనం చేసింది ఒక పది, పదిహేను రోజులపాటు ఆ కాకరకాయ కూర సంగతి కూడ మరిచిపోయి ఆనందం, జానకీ

ఇనస్పెక్టరు: నిన్ను విడుదల చేస్తున్నా! తిన్నగా ఇంటికి వెళ్ళు. భార్య, తల్లి ఎదురు చూస్తూంటారు.

దొంగ: అయ్యబాబు! ఇంకా ఏం తప్పు చేశాననీ, నాకీ శిక్ష విధించారు. ఇప్పుడైనా నన్ను స్వేచ్ఛగా బతకనియ్యరా?

కె. రంగారావు

సాంగత్యంలో సోలలాడాడు ఒకరోజు ఆఫీసునుంచి వస్తూంటే ఆ కాకరకాయలు చూసేసరికి జ్ఞాపకం వచ్చి, ఇంటికి రాగానే జానకితో "చూడు 'జానీ' నాకు ఆ కాకరకాయ కూర అంటే బలే ఇష్టం, ఇవాళ తెస్తా గాని వండుదూ" అన్నాడు అమాయకంగా. "ఏమిటీ? ఆ కా—క—ర—కాయలా? తె—స్తా—రా? వం—డ—మ—న్నారా? అది ఒక కూరేనా, మనుషులు తినేదానా" అన్నట్టు ఆశ్చర్యపోతూ ప్రతిమాట నొక్కి పలికింది జానకి. ఆనందం అంతకంటె ఎక్కువ ఆశ్చర్యపోతూ "అదేమిటి అలా అంటున్నావు; నీ వెప్పుడు ఆ కాకరకాయ కూర తినలేదా?" "ఏమో సుమండీ! నే నెప్పుడు చూడలేదు, తినలేదు, అసలు మాఇంట్లో అలాంటి చెత్తకూరలు వండుకోము" అంది

"హతోస్మి! శేరు రూపాయిన్నర పెట్టి కొనుక్కునే కూర చెత్తకూరా! కూర లన్నింటి ధర మించి, అపురూపంగా దొరికే కూర చెత్తకూరా!" అని అనుకుని ఈ విషయం గురించి వాదనలోకి దిగితే, అసలుకే మోసం వస్తుందని "పోనీలే నీ కిష్టం లేకపోతే నీవు తినద్దు, నాకోసం వండుదూ" అన్నాడు ప్రాధేయపడుతున్నట్టు జానకి ఇబ్బందిగా మొహం పెట్టి "అది ఎలా వండాలో నాకు తెలియదే" అంది అబ్బబ్బ ఈ కూర కాదు కాని, అన్నీ సమస్యలే రెండు నిమిషాలు, ఆలోచించి "దానికేముంది! ఎదురింటి పిన్నిగార్నో పక్కింటి బామ్మగార్నో కనుక్కుని చేయి" అన్నాడు ఆనందం. ఇంక ఎలాగో తప్పేటట్టు లేదని "సరే లెండి! కనుక్కుంటాను. మీరు కూర పట్టుకు రండి" అంది జానకి. అసలు పాపం జానకికి పెండ్లయి, భర్త—ఇంటికి వచ్చేవరకు ఒక్క పూట కూడ వంట చేసిన పాపాన పోలేదు ఇంటిదగ్గర తల్లికి తోడుగా తలచెడిన మేనత్త ఉండడం చేత, మడి పనులు మేనత్త చేస్తే, మైల పనులు తల్లి చేసుకునేది జానకి వంతల్లా కంచంలో వేసిన పదార్థాలకు వంకలు పెడుతూ తినడమే. జానకి ఇంక రెండు రోజులకు వస్తుం దనగానే ఆనందం ఇంట్లోకి కావలసిన బియ్యం, పప్పులు, గిన్నెలు, వంటకి కావలసినవిఅన్నీతయారుచేసి ఉంచాడు. వచ్చిన రోజున ఎన్నిగంటలయినా జానకి వంట ప్రయత్నం మొదలుపెట్టకపోవడం చూసి 'జానకీ! త్వరగా వంట కానీ ఆఫీసుకు టైము అయిపోతూంది" అన్నాడు ఆనందం జానకి తెల్లమొహం వేసి "ఎలాగండీ! నాకు వంట రాదే" అంది నెమ్మదిగా "చంపేశావు, మరెలాగా?". "నేను నెమ్మదిగా నేర్చుకునేవరకు హోటలునించి తెప్పించుకుందాం" అంది జానకి "హోటలా! చస్తే నేను ఇంకా హోటలు—భోజనం చేయనని ఒట్టు వేసుకున్నాను ఎలాగో అలాగా నీకు వచ్చినట్లే వండు అదే తింటాను" అన్నాడు ఆనందం నెమ్మదిగా ఆ పూటకి గిన్నెలతోటి, కుంపటితోటి కుస్తీ పట్టి, ఇంత ముద్దన్నం, మాడిన అరటికాయ వేపుడు తయారుచేశారు భార్యాభర్తలు ఇద్దరూ కలసి జానకి ఇంటినుంచి తెచ్చిన కందిపొడి, ఆవకాయలతోటి ఆ పూటకి భోజనం కానిచ్చారు. "ఆ హోటలు—భోజనం కంటే ఇదే బావుంది" అన్నాడు ఆనందం ఇంక తనకి వంటచేయక తప్పదని నిశ్చయం చేసుకొని జానకి పక్కింటి బామ్మగారి దగ్గరకు వెళ్ళి అన్నం, పప్పు, చారు, ఏవో నాలుగు రకాల కూరలు చెయ్యడం నేర్చుకువచ్చి ఎలాగో వంట చేస్తున్నా ననిపించుకునేది ఆనందం ఆ ఉప్పులేని పప్పు, పుల్లరొడ్డు చారు, నీళ్ళకారే కూరలే తిని భార్యని మెచ్చుకునేవాడు. సరే. ఆనందం తను బజారుకి బయలుదేరి, జానకిని ప్రక్కింటి బామ్మగారి దగ్గరకు వెళ్ళమన్నాడు. వారంరోజులనించి బజారులో ఆనందాన్ని ఊరిస్తున్న ఆ కాకరకాయలు ఆరోజు మచ్చుకి ఒకటైన కనుపిస్తే ఒట్టు పాపం సందులు, గొందులు కాళ్ళరిగేటట్టు తిరిగి హతాశుడై ఖాళీసంచి ఊపుకుంటూ వచ్చిన భర్తకి ఎదురేగింది జానకి.

"జానీ! ఇవాళ దొరకలేదు రేపు పట్టుకువస్తా కాని, నీవు బామ్మగారి దగ్గర నేర్చుకున్నావా?" అని

# చెలిమి

## "సత్యం"

ఎవరు ఎవరో? తెలియకున్నా
ఎచటివారో? ఎరుగకున్నా,
ఒకటిగా చేసేటి కలిమి
వింత ఐనది సుమా! చెలిమి!

బంధువుల మించిన మమత్వం
ప్రాణమైనా యిచ్చు తత్వం
ఉన్నదోయి స్నేహమందున
ఊహ కందని అమృతత్వం!

పెద్ద—చిన్నను భేద భావం
కొద్ది-గొప్పను అహంకారం
మచ్చుకైనా లేని, మానవ!
మనుగడకు స్నేహమే మార్గం!

చెలిమి ఒకటే జీవితమ్మును
తీర్చిదిద్దెడు—సాధనం,
చెలిమి మేలే! జీవితమ్ముకు
వెలుగు నిచ్చెడు కాంతికిరణం!

హృదయమందున తనివితీరని
సుధల నెప్పుడు నింపు చెలిమి
కన్నవారలకన్న, మిన్నగ
'కంటిరెప్పగ' కాచు—చెలిమి!

మరుపురానిది మరువలేనిది
మధురమైనది స్నేహము!
మహిని సాటియె లేదు దానికి
మదికి శాశ్వత బంధము!

# ఆనందరావు

అడిగాడు ఆనందం "ఓ! మరిచిపోతానేమో అని కాగితంమీద రాసుకొచ్చానంది" గర్వంగా జానకి.

"బాగుంది, అలా ఉండాలి" అన్నాడు జానకి బుగ్గమీద చిటికె వేస్తూ. ఆ మర్నాడు కాదుకదా మరి వారం పది రోజులదాకా ఆనందం కాళ్లరిగిపోయేట్టు బజార్లు అన్నీ గాలించినా, ఆ కాకరకాయల దర్శనం అవలేదు. వెధవ వంకాయలు, బెండకాయలు, దొండకాయలు గుట్టలు గుట్టలుగా పోసిఉన్నాయి బజార్లో. అంత తక్కువగా సృష్టించాలా భగవంతుడు ఈ కాకరకాయలని అనుకున్నాడు ఆనందం.

ఒకరోజు సాయంత్రం ఆఫీసునించి జోరుగా వస్తున్న ఆనందం ఒకచోట టక్కున ఎదురుగా ఏ పెద్ద పులో, పామో ఉన్నట్టు సడన్ బ్రేకు వేసి సైకిలు దిగాడు. ఎదురుగా పులి లేదు, పాము లేదు. ఏం కనిపించిందో ఈపాటికి మీరు ఊహించే ఉంటారు. ఆ రోడ్డు ప్రక్కన ఓ ముసలమ్మ గోనెగుడ్డ పరిచి తక్కిన కూరలతోపాటు, ఓ అర్ధశేరు ఆ కాకరకాయలు పోసికొని అమ్ముతూంది. ఆ ముసలమ్మ రూపాయంత బొట్టు పెట్టుకుని, కొప్పు పెట్టింది అసలు ఆ భగవంతుడే ఆనందం బాధ చూడలేక సాక్షాత్తు లక్ష్మీదేవినే పంపాడేమో అనుకున్నాడు. (ఆనందం చిన్నప్పుడు కథల్లో దేవుళ్ళు భక్తుల కోరికలు తీర్చడానికి మారు వేషంతో వస్తారని చదివాడు) సరే. ఆ ముసలమ్మ దగ్గరికి వెళ్లి ఆ అర్ధశేరు బేరమాడి డబ్బులకోసం జేబులో చేయి పెట్టాడు ఏది పర్సు! జేబు ఖాళీ, దమ్మిడి లేదు. ఆ క్షణంలో ఇప్పటివరకు కోపమంటే ఏమిటో తెలియని ఆనందానికి జానకి మీద పీక పిసికేద్దామా అన్నంత కోపం వచ్చింది.

జానకి కాపరానికి వచ్చిన మర్నాడే మాటల సందర్భంలో మొగుడు రెండేండ్లబట్టి ఉద్యోగం చేస్తున్నా దమ్మిడీ నిలవచేయలేదని తెలుసుకుని, ఒక్కడూ ఉన్నప్పుడు జీతం అంతా ఖర్చు చేసినట్టు చేసేస్తే ఇప్పుడెలాగని దూరం ఆలోచించి, అతనికి నచ్చచెప్పి, పర్సు హస్తగతం చేసుకుని, జీతము రాగానే తన కివ్వాలని ఒక ఆర్డరు వేసి, భర్తగారు ఆఫీసుకి వెళ్లేటప్పుడు ముచ్చటగా మూడణాలు కాఫీకని జేబులో వడేసేది. ఆనందం కొత్త పెళ్లాం మోజులో ఆవిడ 'అనుజ్ఞ'కి అడ్డు చెప్పలేకపోయాడు

నిజానికి అప్పుడు జానకి దూరదృష్టికి సంతోషించాడు కూడ కాని ఈ కోపంలో "ఛా, తనింత చవట దద్దమ్మ అయిపోయాడేమిటి, వచ్చి పది రోజులు అయిందో లేదో తనని గుప్పెట్లో పెట్టుకుంది 'భార్య చేతిలో కీలుబొమ్మ అయిపోయి'నందుకు తనని తాను తిట్టుకున్నాడు. ఏది ఏమయినా, ముందర చేతిలో కాసీ లేదు. ఏం చేయటం? పోనీ ఇంటికివెళ్లి తెద్దామన్నా రాను పోను మూడు మైళ్ళు ఉంటుంది. అరగంట అయిపోతుంది.

[illegible] ఈ అర్ధశేరు కాయలు [illegible] సుకు పోతారు. ఆనందానికి ఏం చేయడానికి పాలు పోలేదు. "చూడు అవ్వా! నా దగ్గిర డబ్బులు అయిపోయాయి ఇంటికెళ్లి పట్టుకువస్తాను, ఆ కాకరకాయలు యిస్తావా? తప్పక తొందరగా వెళ్లి పట్టుకువచ్చేస్తాను" అన్నాడు ఆనందం సందే హిస్తూ. "బావుంది బాయనా. నీవు చెప్పేది ఇట్టా ముక్కూ, మొహం తెలియనివారికి అరువులు పెడితే ఆ తాగే గంజినీళ్ళు కూడా దొరకవు బాబూ!" అంది అవ్వ నిజమే! ఆ అవ్వని ఏమన గలడు. "పోనీ ఒకలాగ చెయ్యి అవ్వా! నేను ఇంటికి వెళ్లి డబ్బు తెచ్చేవరకూ ఈ వాచీ నీ దగ్గర ఉంచుకో" అన్నాడు

"అమ్మ బాబో! ఎవరైనా చూస్తే దొంగతనం చేశానని జైల్లో కూర్చోబెడతారు నా కెందుకు బాబు ఈ బెడద, నా డబ్బులు పారేసి తీసుకుపో బాబు అంది" అవ్వ ఆనందం ఆందోళన వర్ణించ ఆ పరమాత్మునికైన శక్యంకాదు ఆ కాకరకాయలని వదలలేక అక్కడే నిలబడ్డాడు; రోడ్డుమీద ఇటూ అటూ చూస్తూ నీ స్నేహితుడైనా కనపడడా అని ఇంతలో ఒకాయన వచ్చి ఆ కాకరకాయలు బేరంచేయ సాగాడు ఆనందం పై ప్రాణాలు పైనే పోయాయి, ఈ కాసిన్ని ఈయన పట్టుకు పోతాడేమోనని ఆనందం అదృష్టంవల్ల అవ్వకి, అతనికి బేరం కుదరలేదు 'ఇంత డబ్బుతో ఒక కూర కొనుక్కునే బదులు ఈ ఖరీదుకి రెండు కూరలు వస్తాయం'టూ కొనడం మానేశాడు. ఆనందం ఇదే సమయమని "కొను సార్! ఇంత ఖరీదులో ఏం కొనుక్కుతింటాము? అవ్వ మరీ ప్రియంగా చెపుతూంది" అని ఒక అడ్డుపుల్ల వేశాడు. అవ్వ ఆనందాన్ని మింగేసేటట్టు చూస్తూ "మా మంచి బాబువే! కొనేది లేకపోగా బేరం చెడ గొడుతున్నావు" అంది ఆనందం రోడ్డు నాలుగు ప్రక్కలా కనిపించినంత మేరా దృష్టి సారించి చూస్తున్నా పరిచయమున్నవాడు ఒక్కడూ కనపడ లేదు రోజూ సమలబారుల్లా తిరిగే స్నేహితులు ఇవాళ ఒక్కడూ కనిపించలేదు రోడ్డుమీద. ఆనందం ఓర్మి నశించిపోసాగింది. ఇంతలో ఇంకో యువకుడు వచ్చి బేరం చేశాడు ఆ కాకరకాయలు ఆనందం ఇదివరకులాగే అడ్డు తగిలాడు గాని ఆ యువకుడు వినకుండా "ఇవంటే మా శ్రీమతికి ప్రాణం వారం రోజులబట్టి తిరుగుతున్నాను ఇవాళ తీసికెళ్లకపోతే సత్యాగ్రహం చేస్తుంది" అని అర్ధశేరు కొనేయబోయి, ధర ఎక్కువగా ఉందని పావుశేరు కొని పట్టుకుపోయాడు అమ్మయ్య! ఇంకా పావుశేరు ఉన్నాయి ఏ గద్దో మళ్లీ వచ్చి తన్నుకుపోయేలోగా ఎవరైనా కనపడరా అని ఆశగా చూస్తున్నాడు ఏమయినా ఇవి పూర్తిగా అయ్యే వరకు కదలకూడదనుకున్నాడు ఆనందం అలా చూస్తున్న ఆనందం దూరదృష్టితో, శరవేగంతో సైకిలుమీద పోతున్న సుబ్బారావు కనబడ్డాడు అరే! వెళ్లిపోతున్నాడు "ఒరే సుబ్బారవూ!" అని ఒక్క పొలికేక పెట్టాడు తన ఉనికి కూడ మరచి ఆనందం. ఆ కేకకి రోడ్డుమీద 'ట్రాఫిక్' ఒక్క నిముషం ఎక్కడ కక్కడ ఆగిపోయాయి. ఏమిటి ఈ కేక! ఏమిటి గావుకా, మావుకా! అని ఆశ్చర్యపోయారు. ఈ 'రాకెట్ యుగంలో' దాన వులు లేరు కాబట్టి మానవుడనే నిశ్చయించి, ఆ కేక ధ్వనించినవైపు చూశారు అందరూ అక్కడ ఏ హత్యో, ఏక్సిడెంటో, చోరీ అయిఉంటుందనే ఉద్దేశ్యం కాని అక్కడ సిగ్గుతో మెలికలు తిరిగి పోతున్న (తన కేక రోడ్డుమీద ఎంత సంచలనం గలిగించిందో అని) ఆనందాన్ని అందరూ చూసి, ఏమి జరగలేదని నిశ్చయించుకొని అందరూ కదలి పోయారు ఎవరి పాటికి వారు. ఆ పిలవబడిన సుబ్బా రావు ఆనందం కేకకి హడలి, గాభరాపడి, ఎదు రుగా వచ్చే బండిని గుద్దించబోయి, తప్పించుకుని వెనక్కి తిరిగి ఆనందం దగ్గిర వాలాడు: 'ఏమిరా! ఎందుకంత గావుకేక పెట్టావు? ఏం కొంప మునిగింది!" ఆనందం సిగ్గుపడుతూ "ఒక రూపాయి ఉంటే ఇయ్యి, మళ్లీ ఇచ్చేస్తాను" అన్నాడు. "ఓరి నీ ఇల్లు బంగారంకాను! ఈ మాత్రం

---

భర్త: ఏమైనా సరే, ఈసారి మన డ్రైవరుని మానిపించేస్తాను ఈ రోజు నాల్గవసారి ప్రమాదం తప్పింది.

భార్య: పోనీ మరో ఛాన్సు ఇచ్చి చూడండి, పాపం.

ఎం. టి. రాజు

---

దానికేనా రోడ్డుమీద అందరిని అంత గాభరా పెట్టావు" అంటూ రూపాయి తీసి ఇచ్చి వెళ్లి పోయాడు అవ్వ అరగంట క్రితమే వెళ్లిపోవలసిన ఆ కాకరకాయలు ఆనందం బేరం చెడగొట్టాడని కోపంకొద్దీ ఓ బేడ రేటు పెంచింది ఎలాగైతేనేం సాధించి గర్వంగా బయలుదేరాడు ఆ కాకరకాయల సమేతంగా ఇంటికి చేరి చూసుకో నా ప్రజ్ఞ అన్నట్టు మందహాసంచేసి జానకికి రుమాలు మూట అందించాడు..

మర్నాడు ప్రొద్దున కాఫీ తాగుతూ జానకితో "చూడు జానీ" మంచి సినిమా వచ్చింది చాలా బావుందిట సాయంత్రం వెడదాము ఆఁ అన్నట్టు ఆ కాకరకాయకూర బాగా చేయి ఏం!" అన్నాడు ప్రేమగా ఆనందం. ఆనందం పెండ్లి అయి రెండు నెలలలోపే అయినా జానకికి సినిమా అంటే విపరీతమయిన పిచ్చి అని, ఏపనైనా కావ లిస్తే సినిమా పేరు చెపితే చాలని గ్రహించాడు. పాపం ఆరోజు ఆదివారం అయినా ఏవో అర్జంటు కాగితాలు ఉన్నాయి రావాలని ఆఫీసరు నిన్న సాయం త్రమే ఆర్డరు వేశాడు. చక్కగా ఇంటిదగ్గర ఉండి ఆ కాకరకాయకూర వేడివేడిగా తినకుండా చేశాడు రాక్షసుడు అనుకున్నాడు ఆనందం. "జానకీ! నేను పన్నెండులోపల భోజనానికి వచ్చేస్తా నీవు వంటచేసి ఉంచు" అని ఇంకోసారి ఆ కాకర కాయల సంగతి జ్ఞాపకంచేసి ఆఫీసుకి బయలు దేరాడు.

భర్తగారికి [illegible] నిమిత్తం వంటింట్లో ప్రవేశించింది. కుంపటి మీద ఎసరు పెట్టి, ఆ కాకరకాయలు ముందేసు కుంది తరగడానికి. కాని ఆ కూర మొహం కూడ ఇప్పటివరకు చూడకపోవడంతో ఎలా తరగాలో తెలిసిందికాదు. పోనీ ఏ బామ్మగార్నో అడుగుదా మంటే "ఈమాత్రం కూడ రానిదానివి, నీవు ఏం ఆడదానివి తల్లీ" అంటుందని అభిమాన పడింది. అసలు ఇదివరకు రెండు మూడుసార్లు వంట గురించి అడగడానికి వెళ్లినప్పుడే "ఈ కాలం పిల్లలు ఏమిటో, అత్తెసరు పెట్టుకోవడమేనా రాదు" అంటూ మొదలుపెట్టి, పిల్లలకి నేర్పక పోవడం తల్లిది తప్పంటూ ఒక చిన్న లెక్చరు దంచింది ఏమయినా ఇంక ఆవిడ దగ్గరకి వెళ్ల కూడదు అనుకుంది ఏముంది, పెద్ద బ్రహ్మాండం. తక్కిన అన్ని కూరలలాగే ఇదీ చెక్కుతీసి తరి గేస్తే సరి అనుకుంది. కాస్త భర్తగారి మీద భక్తిపాలు ఎక్కువ అయి, ముందు అముళ్ళలా కనిపి స్తున్నవి అన్నీ కత్తితో గీసేసింది, తింటూంటే గొంతులో గుచ్చుకుంటాయేమో అని తర్వాత చెక్కుతీసి నిమ్మకాయ సైజు ఆ కాకరకాయలని గోళికాయల సైజులోకి తీసుకొచ్చింది గంట సేపటికి అబ్బ! ఈ బాధంతా ఎవరు పడతారు. చెక్కుతో తరిగి పారేద్దామా అనుకుంది ఒకసారి, కాని! పాపం, ఎంతో ఇష్టంగా తెచ్చుకున్న కూర పాడుచేస్తే ఆయనకి కోపం వస్తుంది. కోపం వస్తే, సాయంత్రం సినిమా ప్రోగ్రాం ఎగిరి పోతుంది అని లేని ఓపిక తెచ్చుకుని అన్నింటికి చెక్కు తీసింది తర్వాత మధ్యకి కోసేసరికి అన్నీ గింజలే కనబడ్డాయి "ఛ! ఇన్ని గింజలున్నాయి ఏమిటని ఆ గింజలన్నీ తీసేసింది (ఏ బొప్పాయి కాయి గింజలో తీసేసినట్లు) తర్వాత బామ్మగారు చెప్పిన కొలతల ప్రకారం అన్నీ వేసి కుంపటిమీద పెట్టింది అంటే ఆ కూర రుచి ఎలా ఉండ బోతుందో మీకిపాటికి తెలుసుకునే ఉండాలి! పాపం ఆ బామ్మగారు ఏమైనా కలగంది గనకనా. పావు శేరు ఆ కాకరకాయలని చిత్రవధ చేసి, చిత్రికపట్టి పావుశేరులో నాలుగోవంతో, మళ్లీ మాట్లాడితే ఆరోవంతో చేస్తుందని అనుకోకపోవడంతో పావు శేరుకి కొలతలు యిచ్చింది కూర కుంపటిమీద పెట్టి జానకి ఆరోజు వచ్చిన 'పత్రిక' చదవ డంలో పడిపోయింది ఆ పావుశేరులో నాలుగు వంతులు కూర ఉడికి, ఉడికి నీరు అడుగంటి మాడబోతూ ఉండగా, ఆనందానికి ఆ కూర రుచి చూసే యోగం ఉండడంవల్ల జానకి నాసికా రంధ్రాలకి ఆ మాడువాసన సోకి వున్నత పశనం లోంచి లేచి వంటింట్లోకి ఒక్క గెంతు గెంతింది. "అమ్మో! నయమే, పూర్తిగా మాడలేదు" అను కుంటూ లిస్టు ప్రకారం పోపు పెట్టింది ఒక పెద్దసైజు నిమ్మకాయంత ముద్ద అయింది ఆ కూర [illegible] ఆ కూర ఒక్కటే వంద [illegible]కి సరిపోవడంతో ఇంకేమి వండకుండా ఒక్క

# సొంపుగ వ్రాయుటకు
# కృష్ణవేణి సిరా






సోల్ ఏజంట్లు
నేషనల్ ప్రొడక్ట్స్ సిండికేట్,
మద్రాసు - 21





## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములోమీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1 25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి పి ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W P) JULLUNDUR CITY**



మీ అలంకారమునకు




# నీపా

టాయిలెట్ పౌడరు | హేర్ ఆయిల్

ఎ కె ఎస్. & కంపెని
అడయార్, మద్రాసు-20

[SP AKS 8.


## ఆనందరావు

చారు మాత్రం చేసి ఆనందరావు రాకకోసం చూడ సాగింది.

అక్కడ పాపం ఆనందం ఆఫీసులో 'ఫైల్సు' ముందు వేసుకున్నా, ఇంటిదగ్గర తినబోయే కూర మీద దృష్టి ఉండడంచేత అన్నీ శుద్ధ తప్పులు రాసి, ఆఫీసరుచేత చివాట్లు తిన్నాడు ఎలాగయితేనేం పన్నెండు గంటలకి ఆఫీసరుచేత వెళ్లమ్మ అని పించుకొని ఆఘమేఘాలమీద ఇంటికొచ్చి పడ్డాడు. పదిగంటల భోజనం అలవాటయిన ఆనందానికి పన్నెండు అవడంతోటి ఆకలి జోరుగా వేసి, వీధి లోంచే "జానకీ! వడ్డించెయ్" అని కేకవేసి బట్టలు మార్చుకొని కాళ్లు కడుక్కొని కంచంముందు కూర్చుని ఆ కాకరకాయకూర కోసం ఆతృతగా చూశాడు కాని కూర కనిపించకపోవడంతో ప్రక్కన కూర్చున్న జానకిని "ఏది! ఆ కాకరకాయ కూర పట్రా" అన్నాడు ఇంకొంచెం వేయమన్నాడు అనుకుని జానకి "అంతే అయిందండి అంతా కలిపి. అంతా మీకే వేశాను" అంది ఆనందం మళ్లీ కంచంవేపు చూసి "ఏది? ఎక్కడ వేశావు" అన్నాడు విసుగుగా. "అదేమిటండీ, ఎదురుగా ఉన్నదే కనిపించడంలేదా ?" అని ఆ ముద్దవైపు వేలుతో చూపింది "బలేదానివే, అది బీరకాయ పచ్చడి, హాస్యాలు చాలించి త్వరగా పట్టా అంత కూరకి, పచ్చడికి తేడా తెలియనంత వెర్రివాడ్ని అనుకున్నావా" అన్నాడు ఆనందం. జానకి వెర్రి మొహం వేసి "పచ్చడి ఏమిటండీ ? ఆ కాకరకాయ కూరే. బామ్మగారు చెప్పినట్లే చేశాను" అంది లోలోపల ఆనందం పచ్చడి అంటున్నా డేమిటి, కొంప తీసి కూర ఇలా చేయరా ఏమిటి అనుకుంటూ. ఆనందం ఆశ్చర్యంగా "ఇది కూరా ? ఇదేమిటి ఇలా చేశావు ముద్దలాగా మా అమ్మ చేసినప్పుడు ఇలా ఉండేది కాదే" అన్నాడు నీరసంగా సగం ఉత్సాహం తప్పి. అయినా ఆశ చావక కొంచెం తీసి నోట్లో పెట్టుకున్నాడు. ఆ కూర రుచి వర్ణించడం నాకు కాదు, ఆనందాన్ని పుట్టించిన బ్రహ్మకి కూడా శక్యంకాదు అది తిన్న ఒక్క ఆనందానికి తప్ప పుల్లగా, కారంగా, ఉప్పగా, నల్లగా, పచ్చగా, ఎర్రగా అన్ని రుచులు, అన్ని రంగులు కలిసిన ఆ కూరని నోట్లో పెట్టుకున్న ఆనందం వెంటనే తుబుక్కుని ఉమ్మేసి, ఉగ్రుడై కంచం నెట్టేసి లేచి విల్లుని జానకిమీద విరుచుకుపడ్డాడు జానకిని ఏం కేకలు వేశాడో, నేను చెప్పనక్కరలేకుండానే మీరు గ్రహించిఉంటారు. నిజమే ఆనందం కాదు, ఎవరికైన వస్తుంది కోపం. పాపం ఏడాదినించి తినక, బజార్లో దొరకక దొరికినది, ఎంత కష్టం, ఎంత అవమానపడి తెచ్చాడు ప్రియంగా. అది అలా తగలబడినప్పుడు ఎవరికి కష్టం కలగదు? తల్లి తోనే తనకు, ఆ కాకరకాయలకీ ఋణం తీరిపోయిందని, చస్తే ఇంక ఆ కాకరకాయల పేరెత్తను, తినను అని ఒట్టు వేసుకున్నాడు ఆనందం. పాపం జానకికి ఆరోజు ఆ కొత్తసినిమా ప్రోగ్రాం 'కేన్సిల్' అయిందని నేను వేరే చెప్పనక్కరలే దనుకుంటాను.

★